Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

సత్యమేవ జయతే

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 28] AMARAVATI, TUESDAY, NOVEMBER 21, 2017.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 21st November, 2017.

## L. A. BILL No. 28 of 2017

**A BILL TO PROVIDE FOR DELIVERY OF TRANSPERENT, EFFICIENT AND TIMELY PUBLIC SERVICES TO THE ELIGIBLE PERSONS IN THE STATE OF ANDHRA PRADESH AND FOR MATTERS CONNECTED THEREWITH ARE INCIDENTAL THERETO.**

Be it enacted by the Legislature of the state of Andhra Pradesh in the Sixty-eighth year of the Republic of India as follows, -

CHAPTER I

**PRELIMINARY**

**1.** (1) This Act may be called the Andhra Pradesh Public Services Delivery Guarantee Act, 2017. Short title, extent and commencement.

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall be deemed to have come into force with effect on and from the 18th October, 2017.

Definitions. **2.** In this Act, unless the context otherwise requires,-

(a) "Applicant" means a person who is eligible for obtaining a public service including a legal person.

(b) "Government" means the Government of Andhra Pradesh.

(c) "Local Authority" means any authority, Municipal Corporation, Municipal Council, Nagar Panchayat, Industrial township, Zilla Praja Parishad, Mandal Praja Parishad, Gram Panchayat and other local self Government constituted by law and also includes development authorities.

(d) "Notification" means a notification published in the Andhra Pradesh Gazette and the word "Notified" shall be construed accordingly.

(e) "Person" shall include any company, or association or body of individuals, whether incorporated or not.

(f) "Prescribed" means prescribed by rules made under this Act.

(g) "Public Authority" means,-

(i) any Department or authorities of the Government;

(ii) any organisation or authority or body or corporation or institution or a local authority, established or constituted;

(a) by or under the Constitution of India, in the State;
(b) by any other law made by the State Legislature;
(c) by notification issued by the Government.

(iii) and includes, an institution, a co-operative society, a Government Company or an authority owned, controlled or financed by the State Government.

(h) "Service" means services, including functions, obligations, responsibility or duty, to be provided or rendered by a public authority;

(i) "Stipulated time" means the maximum time to provide the service by the public authority;

## CHAPTER - II

## RIGHT TO OBTAIN DELIVERY OF SERVICES

**3.** Every person shall have the right to obtain delivery of services within the stipulated time. Right to obtain Delivery of Services within the stipulated time.

**4.** The Public Services delivered by the public authority shall be made available online as notified by the Government from time to time. Right to obtain delivery of services.

**5.** The Government may prescribe the services to which this Act, shall apply and the stipulated time within which the services shall be provided. Notification of Services by the State Government

**6.** The Public Authority shall designate Officer/Officers for providing public services under this Act. Designation of officers for providing public services.

## CHAPTER - III

## DELIVERY OF PUBLIC SERVICES

**7.** (1) A person may apply for delivery of service online in the prescribed form with necessary particulars and supporting documents. Application for providing public service.

(2) Every application received, shall be given a number by the designated officer to enable the applicant to monitor the status of the application online in accordance with such procedure as may be prescribed.

**8.** (1) The designated officer, on receipt of the application, shall dispose of the same within the stipulated time. Disposal of application.

(2) The stipulated time shall start from the date of application for delivery of public service is submitted to the designated officer.

(3) The Designated Officer shall ensure that there is no physical interface between applicant and the officers for delivery of public services.

(4) The Designated Officer shall give reasons in the order, in case the application is rejected.

**9.** Every Designated Officer who fails to deliver the public service to a person within the stipulated time shall be liable to pay compensation to the applicant at such rates as may be prescribed. Failure to deliver service in time

**10.** Any person whose application is rejected under sub-section (4) of section 8 or who is not provided the service within the stipulated time, may file an appeal before such authority, within such time and in such form as may be prescribed. Appeal by the aggrieved person.

Revison.

**11.** The Appellate Authority and the Government may at any time for the purposes of satisfying itself or themselves as to the correctness, legality, propriety or regularity of proceeding or order passed by the Designated Officer or Designated Officer and Appellate Authority, as the case may be, either suomotu or on an application made to it or them, call for and examine the records and pass such orders with reference thereto as it or they think fit.

Powers to designated officer and appellate authority.

**12.** (1) The Designated Officer and Appellate Authority shall, for the purposes of its functions under this Act, have the same powers as are vested in a Civil Court under the Code of Civil Procedure, 1908 in respect of the following matters, namely, -

(i) discovery and production of any document or other material object producible as evidence;

(ii) receiving evidence on affidavits;

(iii) such other matter which may be prescribed.

(2) The Authority shall not be bound by the procedure laid down in the Code of Civil Procedure, 1908 but shall be guided by the principles of natural justice and subject to the other provisions of this Act and of any rules made thereunder, the Authority shall have the power to regulate its own procedure.

committees to monitor the compliance of provisions of the Act.

**13.** A Committee

(1) with the District Collector and Magistrate as Chairman and General Manager, District Industries Centre as one of the Member along with other Members for Industries and Business and another Committee consisting of such number of Members at the District Level, and

(2) two State Level Committees consisting of such number of members at different Levels.

as may be prescribed shall monitor the delivery of pubic services to the applicants/ persons within the stipulated time.

## CHAPTER - IV

## MISCELLANEOUS

Bar of jurisdiction of courts.

**14.** No court shall entertain any suit, application or other proceeding in respect of any order made under this Act and no such order shall be called in question otherwise than by way of an appeal or revision under this Act.

Protection of action taken in good faith.

**15.** No suit, prosecution or other legal proceedings shall lie against an employee of public Authority for anything which is done is purported to have been done in good faith in pursuance of the provisions of this Act or the rules made thereunder.

Developing culture to deliver public services within the stipulated time limit

**16.** (1) The defaults on the part of designate officer/appellate authority in the time bound delivery of public services as defined in this Act shall not be counted towards misconduct as the purpose and object is to enhance and imbibe a culture to deliver time bound public services.

(2) In case of any competent authority who is a habitual and wilful defaulter, without any reasonable cause and persistently fails to receive an application or has failed to provide the public service within the stipulated time or intentionally denied the request for the public service or delayed inordinately, the committee at State Level, as notified, shall be competent to recommend appropriate action to the competent disciplinary authority after recording a finding to this effect. The competent disciplinary authority shall dispose such recommendations within ninety days and inform the action taken to the recommending authority.

**17.** In relation to the services notified under this Act and its implementation, the provisions of this Act shall have effect notwithstanding anything inconsistent therewith contained in any other law for the time being in force or in any rules having effect by virtue of any law other than this Act. Act to override other Laws.

**18.** The Government may issue to the Public Authority such general or special directions in writing for the purpose of effective implementation of this Act and the Public Authority shall be bound to follow and act upon such directions. Power of Government to issue directions.

**19.** (1) If any difficulty arises in giving effect to the provisions of this Act, the Government, as occasion arises, by an order published in the Andhra Pradesh Gazette, do anything not inconsistent with the provisions of this Act, which appears to it to be necessary or expedient for the purpose of removing the difficulty. Power to remove difficulties.

(2) Every order made under sub-section (1) shall be laid, as soon as may be, after it is made, before each House of the State Legislature.

**20.** (1) The Government may, by notification, make rules to carry out the provisions of this Act.

(2) Every rule made by the State Government, under this Act shall be laid, as soon as may be after it is made, before each House of State Legislature, while it is in session, for a total period of fourteen days which may be comprised in one session or in two or more successive sessions, and if, before the expiry of the session immediately following the session or the successive sessions aforesaid, both Houses agree in making any modification in the rule or both Houses agree that the rule should not be made, the rule, shall thereafter have effect only in such modified form or be of no effect, as the case may be; so, however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule. Power to make rules.

**21.** The Andhra Pradesh Public Services Delivery Guarantee Ordinance, 2017 is hereby repealed. Repeal of Ordinance, No.3 of 2017

## STATEMENT OF OBJECTS AND REASONS

Government of Andhra Pradesh is committed to improve the quality of public services in the State by providing transparent, efficient and timely services, and facilitating ease of doing business through efficient public service delivery. To ensure the same and create a culture of ease of doing business in Andhra Pradesh, the Government has prepared the Andhra Pradesh Public Services Delivery Guarantee Bill, 2017 that mandates clear timelines for delivery of public services.

**2.** Broadly, the key provisions of the Andhra Pradesh Public Service Delivery Guarantee Bill, 2017 include:-

**1. Services**

(a) Every person shall have the Right to obtain Delivery of Services within the stipulated time.

(b) The Public Services Delivered by the Public Authority shall be made available online as notified by the Government from time to time.

(c) Government may prescribe the services to which this Act shall apply and the stipulated time within which the services shall be provided.

(d) The Public Authority shall designate Officer/Officers for providing Public Services under this Bill.

**2. Delivery of Services**

(a) A person may apply for Delivery of Service online in the prescribed form with necessary particulars and supporting documents.

(b) Designated officer to process the application in stipulated time.

**3. Appeal & Penalty**

(a) Applicant may file an appeal before the Appellate Authority if service is not delivered within stipulated time.

(b) Every Designated Officer who fails to deliver the public service to a person within stipulated time shall be liable to pay compensation to the applicant.

**4. Monitoring**

(a) One Committee with District Collector and Magistrate as Chairman and General Manager - District Industries Centre as one of the Member along with other Members for Industries and Business.

(b) One Committee consisting of prescribed number of members at the District Level for other services.

(c) Two Committees consisting of prescribed number of members at the State Level.

shall monitor the delivery of public services to the applicant.

Accordingly, it has been felt necessary to guarantee the delivery of Public Services to the applicant in the State of Andhra Pradesh.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Public Services Delivery Guarantee Ordinance, 2017 Andhra Pradesh Ordinance No.3 of 2017 was promulgated by the Governor on the 17th October, 2017.

The bill seeks to replace the said Ordinance to give effect to the above decision.

**N. AMARNATHA REDDY**
Minister for Industries, Food Processing,
Agri Business, Commerce and Public Enterprise

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

*Sections 5,7,9,10,12(l)(iii) and 20 of the Bill* authorize the Government to issue notifications and to make rules in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act. All such notifications issued and rules made which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation is thus of normal type and mainly intended to cover matters of procedure.

**N. AMARNATHA REDDY**
Minister for Industries, Food Processing,
Agri Business, Commerce and Public Enterprise

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY

The Andhra Pradesh Public Services Delivery Guarantee Bill, 2017 after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**N. AMARNATHA REDDY**
Minister for Industries, Food Processing,
Agri Business, Commerce and Public Enterprise

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2017, నవంబరు 21వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017 లోని 28వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అర్హులైన వ్యక్తులకు పబ్లికు సేవలను పారదర్శకంగాను, సమర్థవంతంగాను మరియు సకాలంలో సమకూర్చుటకు మరియు అందుకు సంబంధించిన లేదా అనుషంగికమైన విషయములను నిబంధించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

### అధ్యాయము-1

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పబ్లికు సేవలను సమకూర్చు హామీ కొరకైన చట్టము, 2017 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటికి విస్తరించును.

(3) ఇది, 2017, అక్టోబరు 18వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఈ చట్టములో, సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "దరఖాస్తుదారు" అనగా శాసనిక వ్యక్తితో సహా పబ్లికు సేవలను పొందుటకు అర్హుడైన వ్యక్తి అని అర్థము;

(బి) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అని అర్థము;

(సి) "స్థానిక ప్రాధికార సంస్థ" అనగా శాసనము ద్వారా ఏర్పాటు చేయబడిన ఏదేని ప్రాధికార సంస్థ, పురపాలక కార్పొరేషను, పురపాలక కౌన్సిలు, నగర పంచాయితీ, పారిశ్రామిక పట్టణ వాటిక, జిల్లా ప్రజా పరిషత్తు, మండల ప్రజా పరిషత్తు, గ్రామ పంచాయితీ మరియు ఇతర స్థానిక స్వపరిపాలన సంస్థ అని అర్థము మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థలు కూడా ఇందులో చేరియుండును.

(డి) "అధిసూచన" అనగా ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు "అధిసూచిత" అను పదమును తదనుసారంగా అన్వయించుకొనవలెను.

(ఇ) "వ్యక్తి" అను పదములో ఏదేని కంపెనీ లేదా అసోసియేషను లేదా నిగమిత మొనర్చబడినను, లేకున్నను వ్యక్తుల యొక్క సంస్థ చేరియుండును.

(ఎఫ్) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము.

(జి) "ప్రభుత్వ ప్రాధికార సంస్థ" అనగా,-

(i) ప్రభుత్వము యొక్క ఏదేని శాఖ లేదా ప్రాధికార సంస్థలు;

(ii) ఈ క్రింది వాటి ద్వారా స్థాపించబడిన లేదా ఏర్పాటు చేయబడిన ఏదేని వ్యవస్థ లేదా ప్రాధికార సంస్థ లేదా సంస్థ లేదా కార్పొరేషను లేదా స్థాపన లేదా స్థానిక ప్రాధికార సంస్థ,-

(ఎ) రాష్ట్రములో, భారత సంవిధానము ద్వారా లేదా దాని క్రింద;

(బి) రాష్ట్ర శాసనమండలిచే చేయబడిన ఏదేని ఇతర శాసనము ద్వారా;

(సి) ప్రభుత్వముచే జారీ చేయబడిన అధిసూచన ద్వారా.

(iii) మరియు సంస్థ, సహకార సంఘము, ప్రభుత్వ కంపెనీ లేదా రాష్ట్ర ప్రభుత్వము స్వామ్యత్వము కలిగిన ప్రాధికార సంస్థ, దానిచే నియంత్రించబడిన లేదా ఆర్థిక సహాయము చేయబడిన ప్రాధికార సంస్థ చేరియుండును.

(హెచ్) "సేవ" అనగా ప్రభుత్వ ప్రాధికార సంస్థ ద్వారా సమకూర్చబడు లేదా చేయబడు ఫంక్షనులు, విధులు, బాధ్యత లేదా కర్తవ్యములో సహా సేవలు అని అర్థము;

(ఐ) "నిర్ణీత సమయము" అనగా ప్రభుత్వ ప్రాధికార సంస్థ ద్వారా సమకూర్చబడు సేవకు గరిష్ట సమయము అని అర్థము.

## అధ్యాయము-2

## సేవలను పొందుటకు హక్కు

నిర్ణీత సమయం లోపల సేవలను పొందుటకు హక్కు

3. ప్రతి వ్యక్తి నిర్ణీత సమయములోపల సేవలను పొందుటకు హక్కు కలిగి ఉండవలెను.

సేవలను పొందుటకు హక్కు

4. ప్రభుత్వముచే ఆయా సమయములందు అధిసూచించబడినట్టి విధముగా ఆన్‌లైనులో ప్రభుత్వ ప్రాధికార సంస్థచే సమకూర్చబడు పబ్లికు సేవలను అందుబాటులో ఉంచవలెను.

రాష్ట్ర ప్రభుత్వముచే సేవల అధిసూచన.

5. ఈ చట్టము వర్తించు సేవలను మరియు సదరు సేవలు ఎట్టి నిర్ణీత సమయము లోపల సమకూర్చబడునో అట్టి సమయమును ప్రభుత్వము విహితపరచవచ్చును.

పబ్లికు సేవలు సమకూర్చేందుకు గాను అధికారులకు హోదాను కలిగించుట.

6. ప్రభుత్వ ప్రాధికార సంస్థ, ఈ చట్టము క్రింది పబ్లికు సేవలను సమకూర్చేందుకు గాను అధికారి/అధికారులకు హోదాను కలిగించవలెను.

## అధ్యాయము-3

## పబ్లిక్ సేవలను సమకూర్చుట

7. (1) ఒక వ్యక్తి ఆన్‌లైనులో సేవలను పొందేందుకు విహిత ప్రరూపములో అవసరమైన వివరములతోను మరియు సహాయక పత్రములతోను దరఖాస్తు చేయవచ్చును. పబ్లికుసేవలు సమకూర్చేందుకు దరఖాస్తు.

(2) హోదాను పొందిన అధికారి, స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు ఒక సంఖ్యను ఇవ్వవలెను. తద్వారా దరఖాస్తుదారు, విహితపరచబడునట్టి ప్రక్రియను అనుసరించి ఆన్‌లైనులో దరఖాస్తు యొక్క స్థాయిని మానిటరు చేయుటకు వీలు కలుగుతుంది.

8. (1) హోదాను పొందిన అధికారి, దరఖాస్తును స్వీకరించిన మీదట, దానిని నిర్ణీత సమయము లోపల పరిష్కరించవలెను. దరఖాస్తును పరిష్కరించుట.

(2) పబ్లికు సేవలను పొందేందుకైన దరఖాస్తు, హోదాను పొందిన అధికారికి అది అందిన తేదీ నుండి నిర్ణీత సమయము ప్రారంభము కావలెను.

(3) పబ్లికు సేవలు సమకూర్చేందుకు, దరఖాస్తుదారు మరియు అధికారుల మధ్య ఎటువంటి భౌతిక జోక్యము లేకుండునట్లు హోదా కల్పించబడిన అధికారి జాగ్రత్త వహించవలెను.

(4) దరఖాస్తు తిరస్కరించబడిన సందర్భములో, హోదా కల్పించబడిన అధికారి, ఉత్తరువులో తగిన కారణములను పేర్కొనవలెను.

9. సకాలములో దరఖాస్తుదారుకు పబ్లికుసేవలు సమకూర్చుటలో వైఫల్యము చెందినట్టి, హోదాను పొందిన ప్రతి అధికారి విహితపరచబడినట్టి రేట్ల చొప్పున, దరఖాస్తుదారుకు నష్టపరిహారమును చెల్లించవలసి ఉండును. సకాలములో సేవలు సమకూర్చుటలో వైఫల్యము.

10. 8వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) క్రింద దరఖాస్తు తిరస్కరించబడిన ఎవరేని వ్యక్తి లేదా నిర్ణీత సమయము లోపల సేవలను సమకూర్చబడనట్టి వ్యక్తి విహితపరచబడునట్టి ప్రరూపములో మరియు అట్టి సమయము లోపల అట్టి ప్రాధికారి సమక్షమున అపీలు దాఖలు చేసుకొనవచ్చును. వ్యధితుడైన వ్యక్తిచే అపీల

11. హోదాను పొందిన అధికారి లేదా సందర్భానుసారము అపిలేటు ప్రాధికార సంస్థచే జారీ చేయబడిన ప్రొసీడింగు లేదా ఉత్తరువు యొక్క కచ్చితత్వము, శాసనబద్ధత, ఔచిత్యము లేదా క్రమబద్ధత విషయములో అపిలేటు ప్రాధికార సంస్థ మరియు ప్రభుత్వము ఎప్పుడైననూ తన సంతృప్తిమేరకు, తనంత తానుగా గాని లేదా తమకు దరఖాస్తు చేసుకొనిన మీదట గాని, వాటికి నిర్దేశించబడిన రికార్డులను తెప్పించుకొని పరీక్షించి మరియు తాను లేదా తాము ఉచితమని భావించునట్టి ఉత్తరువులను జారీ చేయవచ్చును. పునరీక్షణ.

హోదా కల్పించబడిన అధికారి మరియు అపిలేటు ప్రాధికార సంస్థకు అధికారములు.

12. (1) ఈ క్రింది విషయములకు సంబంధించి, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద సివిలు న్యాయస్థానములో నిహితమైన అధికారములనే, హోదా కల్పించబడిన అధికారి మరియు అపిలేటు ప్రాధికార సంస్థ ఈ చట్టము క్రింది తన కృత్యములను నిర్వర్తించు నిమిత్తము కలిగి ఉండవలెను, అవేవనగా,-

(i) సాక్ష్యముగా సమర్పించబడదగు ఏదేని డాక్యుమెంట్ లేదా ఇతర వాస్తవ వస్తువును కనుగొని మరియు సమర్పించుట;

(ii) అఫిడవిట్లపై సాక్ష్యమును స్వీకరించుట;

(iii) విహితపరచబడునట్టి ఏదేని ఇతర విషయము.

(2) సివిలు ప్రక్రియా స్మృతి, 1908లో నిబంధించబడినట్టి ప్రక్రియను పాటించుటకు ప్రాధికార సంస్థ బద్ధమై ఉండనవసరములేదు. కాగా సహజ న్యాయ సూత్రముల ద్వారా నడుచుకొని, ఈ చట్టపు మరియు అందు చేయబడిన ఏవేని నియమముల యొక్క ఇతర నిబంధనలకు లోబడి, ప్రాధికార సంస్థ తన సొంత ప్రక్రియను క్రమబద్ధము చేసుకొను అధికారమును కలిగి ఉండవలెను.

చట్టము యొక్క నిబంధనలను పాటించుటలో మానిటరు చేయు నిమిత్తము కమిటీల ఏర్పాటు.

13. విహితపరచబడునట్టి రీతిలో పబ్లికు సేవలను దరఖాస్తుదారులు/ వ్యక్తులకు నిర్ణీత సమయములో సమకూర్చుటను మానిటరు చేయుటకు-

(1) జిల్లా స్థాయిలో, పరిశ్రమలు మరియు వ్యాపారముల వ్యవహారములకు జిల్లా కలెక్టరు మరియు మేజిస్ట్రేటు చైర్మన్‌గాను, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరలు మేనేజరు సభ్యునిగాను, మరియు ఇతర సభ్యులతో కూడిన ఒక కమిటీ మరియు అవసరమైనంత మంది ఇతర సభ్యులతో మరొక కమిటీ మరియు

(2) రాష్ట్రంలోని వివిధ స్థాయిలలో అవసరమైనంత మంది సభ్యులతో కూడిన రెండు కమిటీలు

- ఏర్పాటు చేయబడవలెను.

## అధ్యాయము-4

## వివిధములు

న్యాయస్థానముల అధికార పరిధికి అడ్డంకి.

14. ఈ చట్టము క్రింద చేయబడిన ఏదేని ఉత్తరువు విషయములో ఏదేని దావా, దరఖాస్తు లేదా ఇతర ప్రొసీడింగును ఏ న్యాయస్థానముగాని విచారణకు స్వీకరించరాదు మరియు అట్టి ఏ ఉత్తరువును, ఈ చట్టము క్రింది అపీలు లేదా పునరీక్షణ ద్వారా కాకుండా ఇతర విధముగా ప్రశ్నించబడరాదు.

సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ.

15. ఈ చట్టము నిబంధనలను పురస్కరించుకొని లేదా అందుచేయబడిన నియమములను అనుసరించి సద్భావముతో చేసిన లేదా చేసినట్లు తాత్పర్యతమగునట్టి దేనికైన ఎవరేని వ్యక్తిపై ఎటువంటి దావా, అభియోగము లేదా ఇతర శాసనిక చర్య ఉండరాదు.

16. (1) ఈ చట్టములో నిర్వచించబడినట్లుగా పబ్లికు సేవలను సమకూర్చేందుకైన కాలావధిలో హోదా పొందిన అధికారి/అపిలేటు ప్రాధికార సంస్థపరంగా జరిగిన ఉపేక్షలను పబ్లికు సేవలను నిర్ణీత వ్యవధిలో సమకూర్చే సంస్కృతిని పెంచి, పెంపొందించడం దీని ఉద్దేశము మరియు లక్ష్యం కనుక దానిని వారిపట్ల దుర్వర్తనగా పరిగణించరాదు. నిర్ణీత సమయము లోపల పబ్లికు సేవలను సమకూర్చే సంస్కృతి అభివృద్ధిచెందుట.

(2) సబబైన కారణమేదీ లేకుండా అలవాటుగాను, బుద్ధిపూర్వకంగాను ఎవరేని సమర్థ ప్రాధికారి ఉపేక్షించినయెడల లేదా నిర్ణీత సమయము లోపల ప్రభుత్వ సేవలను సమకూర్చుటలో తరుచుగా ఉపేక్షించినయెడల లేదా పబ్లికు సేవను ఎవరేని వ్యక్తి కోరినపుడు మితిమీరిన ఆలస్యము చేసిన యెడల అధిసూచనలో నిర్వచించబడినట్లుగా, ఈ విషయములో గమనించిన సంఘటనలను రికార్డు చేసిన మీదట, సముచితమైన చర్య తీసుకొనవలసిందని సమర్థ క్రమశిక్షణ సంస్థకు రాష్ట్ర స్థాయి కమిటీ సిఫారసు చేయుటకు సమర్థత కలిగి ఉండును. ఆ సమర్థ క్రమశిక్షణ సంస్థ సదరు సిఫారసులను తొంబది దినముల లోపల పరిశీలించి తగిన చర్యను తీసుకొని ఆ విషయాన్ని సిఫారసు చేసిన ప్రాధికార సంస్థకు తెలియజేయవలెను.

17. ఈ చట్టము క్రింద అధిసూచించబడిన సేవలకు సంబంధించి, దాని అమలు విషయములో ఈ చట్టపు నిబంధనలు తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికిని లేదా ఈ చట్టములో కాక ఏదేని శాసనము వలన ప్రభావము కలిగిన ఏవేని నియమములలో అసంగతముగా ఏమి ఉన్నప్పటికినీ, అమలు కలిగి ఉండవలెను. చట్టము ఇతర శాసనములను అధిగమించుట.

18. ప్రభుత్వము, ఈ చట్టమును సమర్థవంతంగా అమలుపరచు నిమిత్తము వ్రాతపూర్వకముగా సాధారణ లేదా ప్రత్యేకమైన ఆదేశములను ప్రభుత్వ ప్రాధికార సంస్థకు జారీచేయవచ్చును. మరియు సదరు ప్రాధికార సంస్థ అట్టి ఆదేశములను పాటించి, వాటిపై చర్యతీసుకొనుటకు బద్ధమై ఉండవలెను. ఆదేశములు జారీచేయుటకు ప్రభుత్వమునకు అధికారము.

19. (1) ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడిన యెడల, ప్రభుత్వము సందర్భమునుబట్టి, ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడిన ఉత్తరువు ద్వారా, ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేని మరియు ఆ చిక్కును తొలగించు నిమిత్తము అవసరము మరియు ఆవశ్యకమని తోచునట్టి దేనినైనను చేయవచ్చును: చిక్కులు తొలగించుటకు అధికారము.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ప్రతి ఉత్తరువు, అది చేయబడిన సాధ్యమైనంత వెంటనే రాష్ట్ర శాసనమండలి ప్రతి సదనము సమక్షమున ప్రవేశపెట్టబడవలెను.

20. (1) ఈ చట్టపు నిబంధనలు నెరవేర్చు నిమిత్తము ప్రభుత్వము, అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) ఈ చట్టము క్రింద రాష్ట్ర ప్రభుత్వము చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన వెంటనే అపుడు రాష్ట్ర శాసనమండలి అధివేశనమునందున్నచో, ఆ అధివేశనములోను, అది అధివేశనములో లేనిచో అవ్యవహితానంతర అధివేశనములోనూ దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశనములోగాని, రెండు అనుక్రమ అధివేశనములలోగాని చేరి ఉండవచ్చును. అట్లు దానిని ఉంచిన అధివేశనముగాని, దాని అవ్యవహితానంతర అధివేశనముగాని ముగియు లోపల రాష్ట్ర శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు లేక ఆ నియమమును రద్దుచేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు అధిసూచింపబడు తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగిఉండును లేక సందర్భానుసారముగ రద్దగును. అయినప్పటికినీ ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వం చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

2017లో 3వ అధ్యాదేశము రద్దు.

21. ఆంధ్రప్రదేశ్ పబ్లికు సేవలను సమకూర్చు హామీ కొరకైన అధ్యాదేశము, 2017 ఇందు మూలముగా రద్దు చేయబడినది.

## ఉద్దేశాలు - కారణాలు

పారదర్శకంగానూ, సమర్థవంతంగానూ మరియు సకాలంలో సేవలను సమకూర్చడం మరియు సమర్థవంతమైన పబ్లికు సేవలను సమకూర్చడం ద్వారా వ్యాపారం చేయడాన్ని సులభతరంచేయు సదుపాయం కలుగజేయడం ద్వారా రాష్ట్రంలో పబ్లికు సేవల నాణ్యతను మెరుగుపరచడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కట్టుబడి ఉన్నది. ఆ విధముగా జరిగేలా చూచుటకు మరియు ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపారం చేయడాన్ని సులభతరం చేసుకొనే సంస్కృతిని కల్పించుటకుగాను ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ పబ్లికు సేవలను సమకూర్చు హామీ కొరకైన బిల్లు, 2017ను తయారు చేసినది. పబ్లికు సేవలను సమకూర్చడానికై స్పష్టమైన సమయపాలనలను ఇది ఆదేశిస్తుంది.

2. స్థూలంగా, ఆంధ్రప్రదేశ్ పబ్లికు సేవలను సమకూర్చు హామీ కొరకైన బిల్లు, 2017లోని కీలక నిబంధనలలో ఈ క్రిందివి చేరి ఉన్నాయి:-

**1. సేవలు**

(ఎ) ప్రతి వ్యక్తి నిర్ణీత సమయం లోపల సేవలను పొందుటకు హక్కు కలిగి ఉండవలెను.

(బి) ప్రభుత్వముచే ఆయా సమయములందు అధిసూచించబడినట్టి విధముగా ఆన్‌లైనులో ప్రభుత్వ ప్రాధికార సంస్థచే అందించబడు పబ్లికు సేవలను అందుబాటులో ఉంచవలెను.

(సి) ఈ చట్టము వర్తించు సేవలను మరియు సదరు సేవలు ఎట్టి నిర్ణీత సమయములోపల సమకూర్చబడునో అట్టి సమయమును ప్రభుత్వము విహితపరచవచ్చును.

(డి) ప్రభుత్వ ప్రాధికార సంస్థ, ఈ బిల్లు క్రింద పబ్లికు సేవలను సమకూర్చేందుకు అధికారి/ అధికారుల హోదాను నిర్దేశించవలెను.

**2. సేవలను అందించుట**

(ఎ) ఒక వ్యక్తి ఆన్‌లైనులో సేవలను పొందేందుకు నిర్ణీత నమూనాలో అవసరమైన వివరములతోనూ మరియు సహాయక పత్రములతోనూ దరఖాస్తు చేయవచ్చును.

(బి) హోదా కల్పించబడిన అధికారి నిర్ణీత సమయము లోపల దరఖాస్తును ప్రాసెస్ చేయవలెను.

**3. అపీలు మరియు జరిమానా**

(ఎ) నిర్ణీత సమయములోపల సేవ అందించబడనట్లైతే దరఖాస్తుదారు అపిలేటు ప్రాధికారి సమక్షమున ఒక అపీలును దాఖలు చేసుకొనవచ్చును.

(బి) నిర్ణీత సమయము లోపల ఒక వ్యక్తికి పబ్లికు సేవను అందించుటకు విఫలుడైన ప్రతి ఒక హోదా కల్పించబడిన అధికారి, దరఖాస్తుదారుకు నష్టపరిహారమును చెల్లించు బాధ్యతను కలిగి ఉండవలెను.

4. మానిటరింగు

(ఎ) జిల్లా కలెక్టరు మరియు మేజిస్ట్రేటు ఛైర్మనుగాను మరియు పరిశ్రమలు మరియు వ్యాపారము నిమిత్తము ఇతర సభ్యులతో పాటు ఒక సభ్యునిగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరలు మేనేజరుతో ఒక కమిటీ,

(బి) ఇతర సేవల నిమిత్తము జిల్లా స్థాయిలో విహితపరచబడినంత మంది సభ్యులతో కూడిన ఒక కమిటీ,

(సి) రాష్ట్ర స్థాయిలో విహితపరచబడినంత మంది సభ్యులతో కూడిన రెండు కమిటీలు,

దరఖాస్తుదారుకు పబ్లికు సేవలను అందించుటలో మానిటరు చేయవలెను.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దరఖాస్తుదారుకు పబ్లికు సేవలను సమకూర్చుటకు హామీనివ్వడం అవసరమని భావించడమయినది.

ప్రస్తుతము, శాసనమండలి అధివేశనములో లేనందుననూ, మరియు పై నిర్ణయమును సత్వరం అమలులోనికి తేవాలని నిర్ణయించినందుననూ, 2017 అక్టోబరు 17వ తేదీన గవర్నరుగారిచే ఆంధ్రప్రదేశ్ పబ్లికు సేవలను సమకూర్చు హామీ కొరకైన అధ్యాదేశము, 2017 (2017లోని 3వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీ చేయడం జరిగింది.

పై నిర్ణయమును అమలుపరచడానికై సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టబడింది.

ఎన్. అమరనాథ్ రెడ్డి,

పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రి బిజినెస్,
వాణిజ్య మరియు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని 5, 7, 9, 10, 12(1) (iii) మరియు 20వ పరిచ్ఛేదములు వాటిలో నిర్దిష్టపరచిన విషయాలకు సంబంధించి అధిసూచనలను జారీ చేయుటకు, నియమములను చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనాలను నెరవేర్చుటకై ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది. అట్లు జారీ చేయబడిన అధిసూచనలు మరియు చేయబడిన నియమములు చాలా వరకు ప్రక్రియా పరమైన స్వభావముగల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షంలో ఉంచవలెను, మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానముగా ప్రక్రియా పరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

**ఎన్. అమరనాథ్ రెడ్డి,**

పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రి బిజినెస్,

వాణిజ్య మరియు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ పబ్లికు సేవలను సమకూర్చు హామీ కొరకైన బిల్లు, 2017ని రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానము యొక్క 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**ఎన్. అమరనాథ్ రెడ్డి,**
పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రి బిజినెస్,
వాణిజ్య మరియు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ మంత్రి.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati